## 10 హెచ్‌పీమోటర్లంటే సాధ్యం కాని పని..



ములుగు రూరల్, నవంబర్ 26 : 10 హెచ్‌పీ మోటర్లంటే రైతులకు సాధ్యం కాని పని. ఇప్పుడు ఇస్తున్న 24 గంటల ఉచిత కరెంట్‌కు 5 హెచ్‌పీ, 7 హెచ్‌పీ మోటర్లు సాలు. 3 గంటలు లేదా 5 గంటలు కరెంట్ ఇచ్చి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటే బోర్లలో నీళ్ళు ఉండద్దా? సాగు నీటి విషయంలో గతంలో రైతులు పడ్డ ఇబ్బందులు ఇప్పుడు లేవు. 24 గంటల కరెంట్ ఉండటం వల్ల రైతులు పొలాల కాడికి వచ్చి మోటర్ ఆన్‌చేసి పోతున్నరు. పొలానికి సరిపడా నీళ్లు పారినంక ఆటోమేటిక్ సిస్టమ్ ద్వారా బోర్లు ఆఫ్ అవుతున్నయి. 3 గంటల కరెంట్ ఇస్తే రైతులకు నష్టమే జరుగుతుంది.

**- బాదావత్ అనిల్, రైతు, జీవంతరావుపల్లి, ములుగు మండలం.**

## 3 గంటల కరెంట్‌తోని అరెకరం పారదు..



వాజేడు, నవంబర్ 26 : 3 గంటలు కరెంట్ ఇస్తే అరెకరం పంట కూడా తడవదు. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుడు కుదరదు. ఇప్పుడున్న ప్రభుత్వం ఇచ్చే 24 గంటల కరెంట్ బాగుంది. ఇబ్బందులు లేకుండ పంటలు సాగుచేసుకుంటున్నం. ఎప్పుడు వీలైతె అప్పుడు రైతులు నీరు పెట్టుకుంటున్నం. కాంగ్రెసోళ్లు వ్యవసాయానికి 3 గంటలే చాలనడం అర్థరహితం. కరంట్ లేక చేను కాడ రైతులు కాపల ఉన్న రోజులు, విద్యుత్ షాక్, పాము కాటుతో అనేక మంది రైతులు చనిపోయిన పాత రోజులు ఇంకా గుర్తుకు ఉన్నాయి. అలాంటి రోజులు మళ్లీ రావద్దు. కాంగ్రెసోళ్లు చెప్పినట్లు 3 గంటల కరెంట్ ఇస్తే రైతులు ఆగమైతరు. ఎవుసం బంద్ పెట్టుకొని వేరే పనికి పోవాలె.

**- మడకం రమేశ్, రైతు, మొరుమురుకాలనీ, వాజేడు మండలం.**

# పోడు భూములకు పట్టాలిచ్చింది బీఆర్‌ఎస్సే

- **గిరిజనుల సంక్షేమం కేసీఆర్‌తోనే సాధ్యం..**
- **సీతక్క నియోజకవర్గానికి చేసిందేమిటో చెప్పాలి.. ఇచ్చిన మాట కోసం సచ్చేదాక పనిచేస్త**
- **బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతి.. బీఆర్‌ఎస్‌లో 150 మంది చేరిక**



పార్టీలో చేరిన లింగాపూర్ మహిళలతో బీఆర్‌ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

వెంకటాపూర్, నవంబర్ 26 : కాంగ్రెస్ గిరిజనుల పోడు భూములను లాక్కుంటే బీఆర్‌ఎస్ వారికి పట్టాలిచ్చి ఆదుకున్నదని ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ఆదివారం మండలంలోని పాలంపేట, నర్సాపూర్, జవహర్‌నగర్, కేశవాపూర్, తిమ్మాపూర్, శాతరాజుపల్లి, పాపయ్యపల్లి, ఇంచెం చెరువుపల్లి, సింగరకుంటపల్లి, నర్సింగాపూర్, రాజేశ్వర్‌రావుపల్లి, లింగాపూర్, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆమె మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యేకు పిచ్చి పట్టినట్టుందని, ఊరూరూ తిరుగతూ బీఆర్‌ఎస్ నాయకులను బూతులు తిడుతున్నదని, ఆమెకు ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయన్నారు. గతంలో పాలించిన కాంగ్రెస్, రాష్ట్రానికి, నియోజకవర్గానికి చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నించారు. చావునోట్లో కేసీఆర్ తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించాడని, అది ఆగం కాకూడదని పదేళ్లలో ఆదర్శవంతమైన పాలన అందించారన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజలను ఆదుకున్నారని తెలిపారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచినా ధనసరి అనసూయ ములుగు నియోజకవర్గానికి చేయాల్సిన పని గురించి ఒక్కసారైనా సీఎం కేసీఆర్‌కు వినతిపత్రం ఇచ్చిందా అని అన్నారు. గిరిజనుల భూములను అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కొని చెట్లు పెట్టినప్పుడు ఎమ్మెల్యేగా ఏం చేశావని సీతక్కను ప్రశ్నించారు. ఇచ్చిన మాట కోసం సచ్చేదాక పనిచేసే తత్వం నాదన్నారు. ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానన్నారు. జవహర్‌నగర్ గ్రామంలోని వివిధ పార్టీల నుంచి 150 మందికి పైగా నాగజ్యోతి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ప్రచారంలో మూడు మండలాల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, జడ్పీటీసీ గైరుద్రమదేవీ అశోక్, ఎంపీపీ బుర్ర రజితా సమ్మయ్య, పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, సీనియర్ నాయకులు మల్క రమేశ్, డీసీసీబీ డైరెక్టర్ మాడుగుల రమేశ్, సర్పంచులు, ఎంపీటీసీ లు, పీఏసీఎస్ చైర్మన్లు, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మీనర్సింహారావు

## కుమ్మరులను ఆదుకుంటాం

- **ఆత్మీయ సమ్మేళనంలో లక్ష్మీ నర్సింహారావు**
- **ములుగు అభ్యర్థి నాగజ్యోతిని గెలిపిస్తామని తీర్మానం**

ఏటూరునాగారం, నవంబర్ 26 : కుమ్మరులకు అండగా ప్రభుత్వం ఉంటుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కుమ్మరుల జిల్లా స్థాయి ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఆశాడపు దేవేందర్ మాట్లాడుతూ కుమ్మరుల స్థితిగతులు మార్చాలని కోరారు. ఏటూరునాగారంలో ఉన్న కుమ్మరుల స్థలానికి ప్రహరీ, కమ్యూనిటీ హాలు నిర్మించాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని గట్టమ్మ వద్ద ప్రభుత్వం కేటాయించిన స్థలంలో ఫంక్షన్ హాలు నిర్మించాలని లక్ష్మీనర్సింహారావుకు వినతిపత్రం అందజేశారు. అన్నింటికీ హామీ ఇవ్వడంతో కుమ్మరులంతా బడే నాగజ్యోతికి ఓటు వేసి గెలిపిస్తామని తీర్మానం చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చెల్పూరి రాజ్ కుమార్, ములుగు మండల కమిటీ అధ్యక్షుడు విజేందర్, మల్లికంటి శంకర్, మహిళా జిల్లా అధ్యక్షురాలు మల్లమ్మ, గణేశ్, స్థానిక మండల కమిటీ అధ్యక్షుడు సరికొప్పుల వెంకటేశ్వర్లు, ఉట్నూరి రవికుమార్, ఉట్నూరి వెంకన్న, గణపురం రాజశేఖర్, చెల్పూరి శంకర్, కట్ల రమేశ్, సరికొప్పుల భాస్కర్, నవీన్, చిరంజీవి, రాము, కిరణ్, ఉట్నూరి సమ్మయ్య, తుమ్మ మల్లారెడ్డి, వలీబాబా, పెండ్యాల సంతోశ్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## నాగజ్యోతికి ఎమ్మార్పీఎస్ టీఎస్ మద్దతు

ములుగు రూరల్, నవంబర్ 26 : బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు తాము మద్దతిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం భద్రయ్య తెలిపారు. ఆదివారం ములుగులో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో మూడోసారి విజయం సాధించేది బీఆర్‌ఎస్ అన్నారు. ములుగులో నాగజ్యోతి గెలుపునకు తాము కృషి చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి హర్షం సురేందర్, మండల అధ్యక్షుడు కుర్రి వేణు, ఉమ్మడి జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భద్రయ్య

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకుడు

తాడ్వాయి, నవంబర్ 26 : మండలంలోని కాల్వపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపనబోయిన ఓదెలు ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, జిల్లా నాయకుడు ఎట్టి జగదీశ్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఓదెలు మాట్లాడుతూ ఎమ్మెల్యే సీతక్కతో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్ అధికారంలోకి రావాలన్నారు. బడే నాగజ్యోతి భారీ మెజార్టీతో గెలుస్తుందని తెలిపారు. వారి వెంట చలమయ్య, పీరీల నరేశ్, బాబురావు తదితరులున్నారు.



పార్టీలో చేరిన ఓదెలుతో బీఆర్‌ఎస్ నాయకులు



మంగపేట: ప్రచారం చేస్తున్న నాయకులు



ఏటూరునాగారం : శ్రేణుల ప్రచారం

## గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముమ్మర ప్రచారం

- **నాగజ్యోతిని గెలిపించాలని వినతి**

మంగపేట, నవంబర్ 26 : మండలంలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. క్లస్టర్ ఇన్‌చార్జిలు ఆదివారం గ్రామాల్లో వార్డుల వారీగా ఇంటింటికీ వెళ్తూ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కమలాపురం, బోరునర్సాపురం, మల్లూరు, చుంచుపల్లి, రాజుపేట, రమణక్కపేట, సంగంపల్లి, కోమటిపల్లి, నర్సింహసాగర్, తిమ్మంపేట, బుచ్చంపేట, అకినేపల్లిమల్లారం, బాలన్నగూడెం, కొత్తూరు మొట్లగూడెం గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో పార్టీ మండలాధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, వైకుంఠం, నరేందర్, వత్సవాయి శ్రీధరవర్మ, బాడిశ నాగరమేశ్, రాజుయాదవ్, సిద్దంశెట్టి లక్ష్మణ్‌రావు, నర్రా శ్రీధర్, తుక్కాని శ్రీనివాస్, రాజమల్ల సుకుమార్, శ్రీను, సుంకోజు ప్రశాంత్, మూగల రమేశ్, రామకృష్ణ, జాడి కృష్ణ, రమణ, అర్జున్, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

**రాంనగర్‌లో..**

ఏటూరునాగారం : మండలంలోని రాంనగర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జయకృష్ణ, రైతు సమన్వయ సమితి నాయకుడు గారె ఆనంద్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో నాయకులు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**తాడ్వాయిలో..**

తాడ్వాయి : మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ, ఎర్రగడ్డకాలనీల్లో గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారి సాంబయ్య ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ ములుగు అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. నమూనా ఈవీఎంతో ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రచారంలో ఏసుబాబు, శ్రీనివాస్, రాజేందర్, వంశీ, శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి : నమూనా ఈవీఎంతో ప్రచారం



ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

## ఓటు వేసిన ఎన్నికల అధికారులు

**పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ములుగు రూరల్/ములుగు టౌన్, నవంబర్ 26 : ఎన్నికల అధికారుల సౌకర్యార్థం ములుగు కేంద్రంలోని సంక్షేమ భవనంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయగా ఆదివారం అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేసి విధులకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఓటింగ్ సరళిని కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ డీఎస్ వెంకన్న పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈసీ ఆదేశాల మేరకు ఎన్నికల సిబ్బంది ఓటు వేసేందుకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్, ఎన్నికల విధులు నిర్వర్తించే ఉద్యోగుల కోసం సోమ, మంగళవారాల్లో సైతం పోలింగ్ బూత్ ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్వో అంకిత్‌తో కలిసి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు లిపారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించారు. సమావేశంలో ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, తహసీల్దార్ విజయభాస్కర్, పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.